

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## భండాసురు వధలో కామాక్షితాయి




**బుచ్చి అక్టోబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు భండాసుర వధలో భక్తులు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా వారణాశి గంగాప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, ముంగరశివకుమార్ తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## వేదగిరిపై విజయలక్ష్మి అలంకారం



**నెల్లూరురూరల్, అక్టోబరు1 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని నిర్వహిస్తోన్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో శనివారం ఆదిలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ శరన్నవరాత్రి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ప్రతినిత్యం ఆదిలక్ష్మీదేవి సర్వాలంకారశోభితంగా వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని, భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు. ఆదివారం అమ్మవారికి సరస్వతిదేవి అలంకారం చేస్తారు.

## శ్రీకాళికాదేవిగా రాజరాజేశ్వరి



**నెల్లూరు అక్టోబర్ 01 ప్రభాతవార్త-హరనాథపురం** నగరంలోని స్దానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవరోజు శ్రీకాళికామాత అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం సంపుటీకరణ చండీ హోమం, అభిషేకాలు నిర్వహించిన అర్చకస్వాములు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలందుకున్న రాజరాజేశ్వరి అలాగే అష్టాదశ శక్తిపీఠాల నుండి తెప్పించిన సామగ్రితో కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించి శ్రీగిరిజాదేవి, శ్రీమాణిక్యాంభాదేవి అలంకారాలను నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో చైర్మన్ రత్నం జయరాం, ఈవో గిరికృష్ణ, ఆలయ ఆహ్వాన కమిటి సభ్యులు, పాల్గొన్నారు.

## శ్రీధనలక్ష్మీ అలరించిన శ్రీకన్యకా పరమేశ్వరి



**నెల్లూరు అక్టోబర్ 01 ప్రభాతవార్త-హరనాథపురం** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరంలోని స్టోన్‌హౌస్ పేటలో భక్తుల పూజలందుకుంటున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆరవరోజు శనివారం శ్రీధనలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జరిగాయి. సాయంత్రం అమ్మవారికి ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాద్, పాలకమండలి సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాద వినియోగాలను అందించారు.

## రెవెన్యూశాఖలో అడ్‌హక్ పదోన్నతులు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** రెవెన్యూశాఖకు సంబందించిన నలుగురు ఉద్యోగులకు అడ్‌హక్ పదోన్నతులు కల్పించిన కలెక్టర్ వారికి పోస్టింగ్‌లు కూడా కల్పించారు. గూడూరు ఆర్‌డిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం.లక్ష్మీచైతన్యమ్మకు స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి కల్పించి ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో నియమించారు. నెల్లూరులోని డిఎస్‌ఓ కార్యాలయంలో ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ ఎస్‌కె.అబ్దుల్‌ఖాదర్‌కు స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో నియమించారు. చిల్లకూరులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎండీ.అజీముల్లాఖాన్‌కు డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి కల్పించి దుత్తలూరులో, కొడవలూరులో ఎంఆర్‌ఐగా పనిచేస్తున్న జి.మల్లికార్జునకు డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి కల్పించి దగదర్తి మండలంలో నియమించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూ 14 వేల కోట్లు



**కావలి, అక్టోబరు 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్‌ఆర్ చేయూత పథకాన్ని ప్రవేశపెట్టి 14 వేల కోట్ల రూపాయల్ని విడుదల చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందని వ్యవసాయ శాఖా మాత్యులు కాకాణి గోవర్దన్‌రెడ్డి తెలిపారు. కావలి ఎంపిడివో కార్యాలయ ఆవరణలో వైఎస్‌ఆర్ చేయూత 3వ విడత కార్యక్రమం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు వైఎస్‌ఆర్ చేయూత పథకం కింద 648 కోట్ల రూపాయలు విడుదల చేసి మహిళాభ్యుదయానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినప్పటికీ సంక్షేమ పథకాలను మాత్రం నిరాఘాటకంగా కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న వ్యక్తులలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలిపారు. ఆయన కంటే మిన్నగా జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన ఈ మూడున్నరేళ్లలో 98 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఏ ఒక్కరితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికి వాలంటీర్ల ద్వారా అందిస్తున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, బాగోగులలో నిత్యం తలమునకలవుతున్న జగన్మోహన్‌రెడ్డి పాలాభిషేకం చేయించుకోవడానికి అర్హుడన్నారు. ఇటువంటి తరుణంలో ప్రజలకు మళ్లీ పంగనామాలు పెట్టేందుకు నారా చంద్రబాబునాయుడు సిద్దంగా వున్నారని మంత్రి కాకాణి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు పాలనలో మధ్యతరగతి ప్రజలు పేదవారుగా, పేదవాడు అడ్డుక్కు తినేవాడిగా దిగజారిపోయాడన్నారు. ప్రజల, మహిళల సంక్షేమంపై ఆయన ఏనాడు ఆలోచించలేదన్నారు. ఆయన పాలనలో జన్మభూమి కమిటీలు దయతలిస్తేనే సంక్షేమ పథకాలు అందేవని ఎద్దేవ చేశారు. చంద్రబాబు బూటకపు హామీలు, ప్రసంగాలు ప్రజలు నమ్మవద్దన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, తాను సొంత అన్నదమ్ములాగా కలిసి మెలిసి వున్నామన్నారు. కావలి నియోజకవర్గంలో ఏ అవసరం వచ్చినా ఆయనకు అండగా వుంటానన్నారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డిని రెండు సార్లు ఎమ్మెల్యేగా చేశారని ఈసారి మరలా గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యే చేయాలన్నారు. ఈ జిల్లాలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీసుకొచ్చినన్ని నిధులు ఏ శాసనసభ్యుడు తీసుకురాలేదన్నారు. సియం జగన్మోహన్‌రెడ్డి దగ్గర ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఎంతో గౌరవం, అభిమానం వుందన్నారు. జోరుగా వర్షం పడుతున్నప్పటికీ ఈ వైఎస్‌ఆర్ చేయూత కార్యక్రమం జయప్రదం చేసిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా, కొవిడ్ మూలంగా ప్రజలు నానా అవస్థలు పడినప్పటికీ ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఒక్క పథకాన్ని కొనసాగించారన్నారు. ఈ గొప్పతనం ఆయనకే దక్కిందన్నారు. తండ్రికి మించిన తనయుడుగా జగనన్న ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. విద్యకు, వ్యవసాయానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు. కావలి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గడపగడపకు చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికి ఇంటి వద్దకు చేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. నారా చంద్రబాబునాయుడు పాలనపై విమర్శనాస్త్రాల్ని సంధించారు. నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో ఈ జిల్లాలో ఎమ్మెల్యే స్థానాలన్ని గెలిచితీరుతామన్నారు. వ్యవసాయ శాఖా మాత్యులు కాకాణి గోవర్దన్‌రెడ్డి తనకు సలహాలు ఇస్తూ అండగా వుంటూ సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సియం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం వైఎస్‌ఆర్ చేయూత చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి సాంబశివరెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, ఎపియం కాంతారావు, వైసిపి నేతలు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్, కనమర్లపూడి వెంకట నారాయణ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తిరివీధి ప్రసాద్, గంధం ప్రసన్నాంజనేయులు, నాయుడు రాంప్రసాద్, కుందుర్తి శ్రీనివాసులు, జంపాని రాఘవులు, కుందుర్తి కామయ్య, వైఎస్‌ఆర్ ఆసరా లబ్దిదారులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో నూతన పద్దతులు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో జరుగనున్న ధాన్యం సేకరణకు సంబంధించి నూతన పద్దతులు అవలంబించేందుకు అవసరమైన విధివిధానాలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలసంస్ద వైస్‌చైర్మన్-మేనేజింగ్ డైరక్టర్ వీరప్యాండన్ పేర్కొన్నారు. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో చేయాల్సిన ధాన్యం సేకరణపై ఆయన రాష్ట్ర పౌరసరఫరాలసంస్ద కమీషనర్ అరుణ్‌కుమార్‌తో కలిసి శనివారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో ఆయాశాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అరుణ్‌ప్యాండన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నుండి నూతన పద్దతులతో ధాన్యం సేకరణ జరుపనున్నామన్నారు. ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందిస్తున్నట్లు పేర్కొన్న ఆయన రైతుభరోసాకేంద్రాలకు అనుసంధానంగా రైతులకు మేలు జరిగేలా ధాన్యం సేకరణలో టెక్నికల్ అసిస్టెంట్, రూట్ అసిస్టెంట్‌లను నియమిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైతే సచివాలయ సిబ్బంది సేవలను కూడా వినియోగించుకుంటామన్న ఆయన ధాన్యం నాణ్యత పరిశీలన జరిపి తూకం వేసి సంబంధిత కాపీని సంబంధిత రైతులకు కూడా అందజేస్తామన్నారు.

**రబీలో ఉత్పన్నమైన సమస్యలు రాకుండా చర్యలు : అరుణ్‌కుమార్**

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాలసంస్ధ కమీషనర్ అరుణ్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి రబీలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా ఖరీఫ్ సీజన్‌లో పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక చర్యలు తీసుకుంటున్నారన్న ఆయన వాటిని క్షేత్రస్దాయిలో అమలుచేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. రైతుభరోసాకేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ జరిగితేనే రైతులకు లాభం చేకూరుతుందన్నారు. కాగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు సమయం తక్కువగా వున్నందున రబీ సీజన్‌లో ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా ఇప్పటినుండే పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కాగా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జిల్లా పౌరసరఫరాలసంస్ద మేనేజర్ పద్మ, మార్కెటింగ్ ఏడి అనితకుమారి, జిల్లా వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, ఆత్మకూరు ఆర్‌డిఓ కరుణకుమారి, సహాయ పౌరసరాలశాఖాధికారులైన రవి, పుల్లయ్యలతోపాటు అందరు సివిల్‌సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మల ఆర్థిక ప్రగతికి జగనన్న బాటలు



**వింజమూరు, అక్టోబర్1, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా గతంలో ఏప్రభుత్వం చేపట్టిన రీతిలో జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నాడని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని జిల్లా బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలో మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావుల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వైఎస్‌ఆర్ చేయూత 3వ విడత పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమానికి జ్యోతిప్రజ్వలన గావించి సమావేశానికి హాజరైన మహిళలకు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు ఆర్థిక స్వాలంభన పొందేందుకు ఆర్థికసాయంగా వైఎస్‌ఆర్ చేయూత పథకాన్ని అమలు పరుస్తూ అక్కచెల్లెమ్మలను అన్ని విధాల ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనార్టీ మహిళలకు ఏటా 18,700రూపాయల వంతున నాలుగేళ్ళలో 75వేల రూపాయల నగదును అందిస్తున్నా రన్నారు. నెల్లూరు జిల్లాకు 250కోట్ల రూపాయలను మంజూరు చేసి 2.75లక్షల అక్కచెల్లెమ్మలకు ఆర్థిక తోడ్పాటును అందించామన్నారు. నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ గడపగడపలో జగనన్న నినాదం మారుమ్రోగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో వైఎస్‌ఆర్ కుటుంబానికి ఎనలేని ప్రేమ ఉందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమపథకాలను అమలు చేస్తూ తండ్రిని మించిన పరిపాలనను అందిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడన్నారు.

**చేయూత'తో మహిళలు ఆర్థిక సుస్థిరత పొందాలి**



రాష్ట్ర ప్రభుత్వం వైఎస్‌ఆర్ చేయూత పథకం ద్వారా 45నుండి 60సంవత్సరాల లోపు వయసు కలిగిన ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనార్టీ మహిళలకు చేయూత అందించి వారిని ఆర్థిక సుస్థిరత దృష్టిగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ చేయూత 3వ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నతాశయాలతో రూపొందించిన వైఎస్‌ఆర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు ఆర్థిక స్వాలంభన సాధ్యమవుతుందన్నారు. చేయూత ద్వారా వచ్చిన మొత్తాన్ని పెట్టుబడిగా మార్చుకొని చిన్నపాటి దుకాణాలను ఏర్పాటు చేసుకోవడంతోపాటు, గొర్రెలు, మేకల పెంపకంతో ఆర్థిక ఎదుగుదల పొందవచ్చున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వైఎస్‌ఆర్ చేయూత లబ్ధిదారులకు 25కోట్ల 9లక్షలా 12వేలా 500రూపాయల చెక్కును 13,382మంది మహిళలకు అందజేశారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తన వయసుతో సంబంధంతో లేకుండా ఎంతో ఉత్సాహంగా కుర్రాడిలా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎన్నోమార్లు తనతో సంప్రదిస్తారని , నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ముందుంటారన్నారు. జడ్పీ చైర్మెన్ ఆనం అరుణమ్మ, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, కావలి ఆర్‌డిఒ శీనానాయక్, తహసిల్దార్ చొప్పారవీంద్రారెడ్డి , ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి , సర్పంచ్ నల్లగొండ్ల సృజన, వైఎస్‌ఆర్ కాంత్రిపథకం ఎపిడి శేషారెడ్డి, స్థానిక ఎపిఎం సాల్మాన్ రోజ్ , శ్రీనివాసరావ్, ఇతర మండలాల ఎపిఎంలు , భైరవరం, వరికుంటపాడు, కలిగిరి జడ్పీటిసి సభ్యులు లెక్కల లక్ష్మీకాంతమ్మ, రావిళ్ళనాగేంద్రబాబు, పావులూరి మాల్యాద్రిరెడ్డి , ఇతర గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు , స్థానిక వైసిపి నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, నీలం సంజీవరెడ్డి, బండి కృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి , మద్దూరు చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ నజీర్, ఎనిమిరెడ్డి కొండలరావ్ , మండాది గురుప్రసాద్, భోజనపు గోపి, కొండపల్లి రమేష్, రొడ్డా కొండయ్య, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం, ఆర్.బి.కె, హెల్త్‌క్లినిక్‌లను ప్రారంభించిన కలెక్టర్, మేకపాటి



**జలదంకి, అక్టోబర్1, ప్రభాతవార్తః** జలదంకి మండలం చామదలలో నూతన సచివాలయ భవనం, రైతుబరోసాకేంద్రం, వై.ఎస్.ఆర్ హెల్త్‌క్లినిక్‌లను శనివారం జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖరరెడ్డితో కలసి ప్రారంభించారు. అదే సముదాయంలో 1.41కోట్లతో నిర్మించనున్న జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్తాపన చేశారు. ఈఉత్సవానికి విచ్చేయున్న అతిధులకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పేందుకు బారీఏర్పాట్లుచేసిన నిర్వాహకుల ఆశలపై వరుణదేవుడు నీళ్ళు కుమ్మరించాడు. దీంతో జోరువానలో కార్యక్రమం కొంత నిరుత్సాహంగా ఆలస్యంగా సాగింది. ముందుగా ఎం.ఎల్.ఎ మేకపాటి గ్రామానికి చేరుకోగా, కలెక్టర్ రావడం కొంత అలస్యం అయింది. అయినా ప్రజలు ఉత్సాహంగా జోరువానలోనే వేచివున్నారు. కలెక్టర్ సముదాయ ప్రాంగణంలోకి చేరుకోగానే మేళతాళాల మధ్య అర్చకులు మేదమంత్రాలతో పూర్ణకుంభం స్వాగతం పలికారు. ప్రారంబోత్సవాల సందర్భంలో కలెక్టర్ అన్నింటినినిశితంగా పరిశీలిస్తూ ఆయా డిపార్ట్‌మెంట్‌ల సిబ్బందితో మాట్లాడుతూ వివరాలు వాకబుచేస్తూ కదలడం వంటివాటితో ఆక్కడ ఆహ్లాదకర వాతావరణం కనిపించి ది. అయితే వర్షంలో కార్యక్రమం కొంత ఆలస్యమైనా గ్రామస్తులు మాత్రం బలే కుషీగా కనిపించారు. ఎందుకంటే ముందుగా విచ్చేసిన ఎం.ఎల్.ఎ మేకపాటి చంద్రశేఖరరెడ్డితో వారు మనస్పూర్తిగా ముచ్చడిస్తూ తమ సమస్యలను విన్నవించుకొన్నారు. అందరిని పలకరిస్తు ఆయనకూడా అర్జీలు స్వీకరించడం జగనన్న పాలనసంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేదా, అభివృద్ధి ఎలావుంది, ఇంకా ఎవరికి అందవలసి వుంది, చేయవలసిన పనులు తదితరాలగూర్చి అందరితో పంచుకోవడంతో ప్రజలు సంతోషంతో గడిపారు. పదకాలు, సంక్షేమం వంటివి వేదికపై అతిధుల ప్రసంగంలో విని ఆనందించాలనుకున్న గ్రామస్తులు ఈరకంగా ఎం.ఎల్.ఎతో మనస్పూర్తిగా మాట్లాడిన వైనంపై బాగా సంతసించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పి.సీతారావమ్మ, జట్.పి.టి.సి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మ, మండల వై.సి.పి కన్వీనర్ జనార్దనరెడ్డి, మండల వైస్ ప్రసిడెంట్ పాలవల్లి మాలకొండారెడ్డి, చామదల ఎం.పి.టి.సిలు విజయ్‌రెడ్డి, అమరావతి, అన్నిశాఖలఅధికారులతో పాటు తహసిల్‌దార్ శీతామహాలక్ష్మి, ఎం.పి.డి.ఒ ఆదినారాయణ, పంచాయతీ వై.సి.పి నేతలు వంటేరు లక్ష్మీనరసారెడ్డి, హజరత్‌రెడ్డిలతో పాటు తిమ్మసముద్రం సర్పంచ్ రావి.ప్రసాద్, కమ్మవారిపాళెం సర్పంచ్ తమ్మినేని.సతీష్, నేతలు గుర్రం.జగ్గయ్య, వట్టికాళ.బాలయ్య, పద్మనాభరెడ్డి, ఎస్.వి శేషారెడ్డి, బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ డి.హరిత సమీక్షించారు. కమిషనర్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో 15వ ఆర్థిక సంఘం నిధుల పనుల అభివృద్ధి, పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్వహణ, మన బడి నాడు - నేడు, సాధారణ నిధుల అభివృద్ధి పనులు, కమాండ్ కంట్రోల్ కేంద్రం నిర్మాణ పనులు, నగరవ్యాప్తంగా పచ్చదనం ఏర్పాటు వంటి వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష చేశారు. అభివృద్ధి పనులను దసరా పండుగ అనంతరం వెంటనే పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటును మాత్రం అత్యంత ప్రాధాన్యతగా భావించి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోమశిల జలాశయానికి పెరుగుతున్న వరద ప్రవాహం



**అనంతసాగరం, అక్టోబర్1, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం సాయంత్రం 34వేల క్యూసెక్కుల వరదప్రవాహం వచ్చి చేరుతుండడంతో జలాశయం అధికారులు 11,12 క్రస్ట్‌గేట్ల ద్వారా 15వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేశారు. శనివారం సాయంత్రానికి 31వేల క్యూసెక్కులు వరదనీరు జలాశయానికి వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్ట్ అధికారులు 3,4,9,10,11,12 క్రస్ట్‌గేట్ల ద్వారా 30వేల క్యూసెక్కుల వంతున వరదనీటిని విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో 71టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌కెఎఫ్‌ఎసి కెనాల్‌ద్వారా 3వేల క్యూసెక్కులు , డెల్టా పవర్‌టర్నల్ ద్వారా 2500క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు.

# 176 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ



**వెంకటాచలం అక్టోబర్ 1 ప్రభాతవార్త** సుదీర్ఘ కాలంగా 15 ఏళ్లగా ఎస్టీలకు పెడింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను మంజూరు చేయటం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గడపగడపకు కార్యక్రములో తిక్కవరప్పాడు పంచాయతీలోని మల్లుగుంట గిరిజన కాలనీలో పర్యటించారు అనంతరం మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి గతంలో ప్రతి పక్షంలో ఉన్న సమయంలో అనేక మార్లు పయత్నం చేశామన్నారు. ఇప్పుడు ప్రభుత్వ అధికారంలోకి రాగనే ఎస్టీలకు ఇళ్ల పట్టాలు అందించటం సంతోషంగా ఉందిన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు తెలుచుకోని సమస్యలను పరిష్కరించటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడ ఇబ్బంది లేకుండా వీదిలైట్లు తాగునీరు, తదితరు సమస్యలను పూర్తి చేశామన్నారు. ముఖ్యమంగా గిరిజన ప్రాంతాలు అబివృద్దిపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్దాయిలో వసతులు కల్పించామన్నారు. 40 లక్షలతో నూడా నిదులతో సన్మానంను నిర్మించి ప్రారంభించారు. గ్రామాలకు సంబందించిన ప్రజలు కోరుకునే అబివృద్ది చేశామన్నారు. నాడు నేడు క్రింద పాఠశాల పనులకు శుంకుస్దాపన చేశారు. నూడా వీసి నందన్‌కూమార్ తహాశీల్దార్ నాగరాజు, ఎంపాడివో సుస్మత్‌రెడ్డి నాయకులు ఉప ఎంపిపి కనుపూరు కోందరామిరెడ్డి ఆరుగుంట ప్రభాకర్‌రెడినడ వైసిపి జిల్లా అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య, సర్పంచ్ చిరంజీవి, ఎంపిపిటిసి సభ్యురాలు పాల్గోన్నారు.

## 40మంది రక్తదానం

**ఉలవపాడు, అక్టోబరు 1, ప్రభాతవార్త** రక్తదాన అమృ త్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేశారు. ఉదయం నుండి ఉలవపాడు పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భా రీ వర్షం కారణంగాచాలా మంది ఆసుపత్రికి చేరుకోలేక పోయారు. భారీ వర్షాన్ని లెక్కచేయకుండా ఆసుపత్రికి వచ్చి రక్తదానం చేసి 40మంది రక్తదాతలకు కృతజ్ఞ తలు తెలిపారు. ఉదయం 10గంటలకు జోరువానలో గొడుగు వేసుకుని, కాలి నడకన ఆసుపత్రికి వచ్చి రక్తదానం చేసిన వికాష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భీమవరం గ్రామం నుండి చీమకుర్తి కృష్ణారెడ్డి తన టీమ్‌తో పాటు వచ్చి రక్తదానం చేయడంతో పాటు, 30 జ్యూస్ ప్యాకెట్లను అందించారు. వర్షం కార ణంగా రక్తదానం చేయలేకపోయిన వారు నితార్సు హపడవద్దని, వచ్చే నెలలో మన ఉలవపాడు ఆసుపత్రిలో మరో రక్తదాన శిబిరం నిర్వహిస్తామని చెప్పారు. రక్తదాన శిబిరం అనుకున్నప్పటికి నుండి మమ్మల్ని ప్రోత్స హించిన ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు



**ఉలవపాడు, అక్టోబరు 1, ప్రభాతవార్త** వైసీపీ పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతు న్నా యని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వీరేపల్లి గ్రామంలో శని వారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాను గుంట మహీధర్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వసంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు గదులకు భూమిపూజ చేసిన ఎంపీపీ



**ఉలవపాడు, అక్టోబరు 1, ప్రభాతవార్త** మండలంలోని కరేడు గ్రామ పంచా యతీ అలగాయపాలెం మండలం ప్రజా పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో 59.48 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులకు ఎంపీపీ వాయిల మ స్తానమ్మ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చేవూరి అ రుణ, కరేడు సర్పంచ్ చేవూరి వెంకటే శ్వర్లు, స్కూల్ హెడ్‌మాస్టర్, స్కూల్ చైర్మన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గజలక్ష్మీగా రాజరాజేశ్వరీ అమ్మవారు



**విడవలూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త** దేవిశరన్నవరాత్రి ఉత్స వలలో భాగంగా విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో కొలువైవున్న శ్రీరాజరాజేశ్వరీ అమ్మవారి ఆల యంలో ఐదవరోజు అమ్మవారు గజలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయకర్తలు, ఆలయ అర్చకులు, నాగరాజస్వామి అభిషేకాలు, అర్చన, సహస్రనామ పూజ ఖడ్గపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అ మ్మవారికి భక్తి పాటలతో భజన చేస్తు పల్లకీసేవ నిర్వ హించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి టెంకాయాలు కర్పూరహారతులు అందజేశారు .కార్యక్ర మానికి వేగూరు అకోశ్‌రెడ్డి, అనుషా, వేనుంబాక శివకుమార్‌రెడ్డి, కొండ్రెడ్డి జగదీష్‌కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, ఉభయకర్తలుగా వ్యవహారించారు. భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం



మర్రిపాడు, అక్టోబర్1, ప్రభాతవార్త: మండలంలోని తిక్కవరం గ్రామంలో శనివారం జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్స వాన్ని గ్రామ యువత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు రక్తదాతలను మోటివేట్ చేసి అత్యధికంగా రక్తం దానం చేయించినందుకు తమ స్నేహితుడు ఇనకుర్తి నాగార్జున జ్ఞాపకార్ధం ప్రతి సం వత్స రంలో తమ గ్రామంలో రక్తదానం క్యాంప్ నిర వ్రహిస్తామన్నారు. అందుకు గాను తిక్కవరం గ్రామ వైసిపి నాయకులు చంద్రా నారాయణస్వామి, బోయపాటి రమేష్, గ్రామ యువత గంగినేని విజయ్‌కుమార్, గం గినేని నరేష్‌శనివారం నెల్లూరులోని బ్లడ్‌బ్యాంక్, రెడ్‌క్రాస్ కార్యాయాలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్ , జిల్లా కలెక్టర్ వారి పర్యవేక్షణలో నెల్లూరు జిలా లపంరాయతీ అధికారి ధనలక్ష్మి, కృష్ణపట్నం పోర్ట్ మేనే జర్ వేణుగోపాల్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ పి. చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ పి. చంద్రశేఖర్‌రెడ్డిలు అప్రిషియేషన్ సర్టిఫికేట్ ను ,షీల్డ్‌నుఅందుకున్నారన్నారు.

## సంతానలక్ష్మిగా మహాలక్ష్మి



చేజర్ల, అక్టోబర్1, ప్రభాతవార్త: చేజర్ల మండలం బోడి పాడులో వేంచేసియున్న మహాలక్ష్మి అమ్మవారు శని వారం సంతాన లక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. గత ఐదురోజులుగా రోజుకొక అలం కారంలో భక్తులు అమ్మ వారిని పూజించారు. 6వ రోజు సంతాన లక్ష్మిగా గ్రామ స్తులు అమ్మవారికి పూజలు చేశారు. ఉదయం హో మం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని రంగు రంగుల పూలతో అలంకరించారు. సాయంత్రం భజనలు నిర్వ హించారు. సంతానం లేనివారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు , యువత పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రసాదాలు స్వీకరించారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో కామాక్షితాయి



సంగం అక్టోబర్ 1 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షితాయి సంగమేశ్వరీస్వామి సన్నిధిలో జరుగుతన్న శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా కామాక్షితాయి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## ఓటర్లుగా నమోదు చేసుకోవాలంటూ పిలుపు

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త తూర్పు రాయలసీమ (నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం) నియోజకవర్గానికి సంబంధించి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకొనేందుకు జిల్లాలోని పట్టభద్రులు, టీచర్లు ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఓటర్లుగా నమోదు చేసుకొనేందుకు చివరితేదీ నవంబర్ 7గా పేర్కొన్న ఆయన తుది ఓటర్ల జాబితా ఈ నెల 31న ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటర్లుగా నమోదయ్యేందుకు పట్టభద్రులయితే ఫారమ్-18ను టీచర్లయితే ఫారమ్-19ను పూర్తిచేసి తమ తమ ప్రాంతాలకు చెందిన ఎంపీడీఓలు, ఎంఈఓలకు అందజేయాలన్నారు. ఇందుకోసం ఆర్‌డిఓ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, ఎంఈఓ కార్యాలయాలలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటుచేయడం జరిగిందన్న కలెక్టర్ ఓటర్ల నమోదు ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్లుగా నమోదయ్యేవారు నెల్లూరుజిల్లాలో నివాసం కలిగివుండాలని, 2016 నవంబర్ 1 నుండి 2022 అక్టోబర్ 31 వరకు మూడేళ్లపాటు హైస్కూల్స్, కాలేజీలు, యూనవర్శిటీలలో అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా పనిచేసివుండాలన్నారు. ఫారమ్-19ను సర్వీస్ సర్టిఫికేట్‌తోపాటు సంబంధిత హెడ్‌మాస్టర్-ప్రిన్స్‌పాల్‌తో ధృవీకరింపజేయాలన్నారు. ఇక నివాస ధృవీకరణకు ఆధార్‌కార్డు-రేషన్‌కార్డు జెరాక్స్‌తోపాటు దరఖాస్తుదారుడి పాస్‌పోర్టు సైజ్ ఫోటో జతచేయాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి.. ఇక పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి నెల్లూరుజిల్లా నివాసి అయివుండాలని, 2019 అక్టోబర్ 31 నాటటికి డిగ్రీ ఉత్తీర్ణత అయివుండాలన్నారు. వీరు ఫారమ్-18తోపాటు డిగ్రీ జెరాక్స్ సర్టిఫికేట్లు జతచేయాలని, గెజిటెడ్ ఆఫీసర్‌తో అటెస్టేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా నివాస ధృవీకరణకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు కాపీలను, పాస్‌పోర్టు సైజ్ ఫోటోను ఫారమ్-18తో జత చేయాలన్నారు. జిల్లాలోని అర్హులైన పట్టభద్రులు, టీచర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్న చక్రధర్‌బాబు 2023లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.

## నూతన కంప్యూటర్ సెంటర్ ప్రారంభం



**వెంకటాచలం అక్టోబర్ 1 ప్రభాతవార్త** మండల పరిదిలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నూతనంగా కంప్యూటర్ సెంటర్‌ను వీసి సుందవవల్లి ప్రారంభించారు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే ఏ రంగములోనే రాణించవచ్చునన్నారు. ఈకార్యక్రములోరిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి ప్రిన్సిపాల్ విజయనందబాబు, కంప్యూటర్ డైరక్టర్ ఎం హసేనయ్య, ఆద్యాపక శిబ్దంది పాల్గోన్నారు.

## సంగం ఆనకట్టపైన గేట్లు మూసివేత





**సంగం అక్టోబర్ 1 ప్రభాతవార్త** సంగం ఆనకట్టపైన అధికారులు రాకపోకలు నిలిపివేస్తు గేట్లు వేశారు. సోమశిల జలాశయం నుండి దిగువకు 12 వేల 5 వందల క్యూసిక్కులు నీరు విడుదల చేస్తుండడంతో సంగం ఆనకట్ట పాలింగ్ షట్టర్లపైన నీరు ప్రవహిస్తుండడంతో ఇరిగేషన్ అధికారులు గేట్లు మూసివేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## వెంకటరమణారెడ్డి కుటుంబానికి పరామర్శ



**సైదాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గిద్దలూరు గ్రామ ఉపసర్పంచు కంభం వెంకటర మణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నా యకులు డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్ శనివారం ప రామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా వెంకటరమణారెడ్డి ఎన్నో సేవలందించారని, ఆయన మృతి చెంద డం తనను ఎంతో కలిచివేసిందని ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీకృష్ణాలయంలో నవరాత్రి వేడుకలు



**జలదంకి, అక్టోబర్1, ప్రభాతవార్త:** జలదంకి మండలం చామదల గ్రామంలో వేంచేసివున్న శ్రీకృష్ణని ఆల యంలో దశరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వ హిస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్ర హం శోభాయమానంగా వెలుగుతున్న వేళ శనివారం అన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చింది. కలశ, ప్రా ణప్రతిష్ట అనంతరం విశేషపూజలు నిర్వహిం చారు .అభిషేకాలు చేశారు. తీర్థప్రసాద వినియోగం జరిగింది .భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శిం చుకున్నారు. మద్యాహ్నం వేళ అన్నదానం నిర్వహిం చారు. ఉభయకర్తలుగా దేవరపల్లి. మాధవరెడ్డి దంపతులు వ్యవహరించారు. వేడుకల నిర్వాహకులు ప్రసా ద్‌మహర్షి, ధనమ్మలు చొరవను భక్తులు ఎంతగానో కొనియాడు తున్నారు.

## ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటా



**సైదాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యక ర్తలకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉం టానని వెంకటగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యా దవ్ తెలిపారు. వెంకటగిరి నియోజ కవర్గంలోని మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు అయిన శనివారం సైదాపురం మండలంలోని సైదాపురం, లింగసముద్రం, అనంతమడుగు, తోకల పూ డి, తిప్పిరెడ్డిపల్లి, గిద్దలూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు మస్తాన్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రమైన సైదాపురంలోని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని నాయకులకు, టిడిపి కార్యకర్తలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సైదాపురంలోని డిప్యూటీ తహసీల్దారు బొలిగర్ల పెంచలయ్య సతీమణి కామేశ్వరి అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తాగునీటి అవసరాలకు అధిక ప్రాధాన్యం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** జిల్లాలో తాగునీటి అవసరాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని..ప్రజలందరికీ నాణ్యమైన సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటిసరఫరా పథకం (ఆర్‌డబ్ల్యుఎస్) ఇంజనీరింగ్ చీఫ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒకరోజు పర్యటన నిమిత్తం శనివారం నెల్లూరుకు వచ్చిన ఆయన స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ కార్యాలయంలో ఆశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రజలకు సురక్షితమైన నాణ్యమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్న ఆయన జిల్లావ్యాప్తంగా వున్న నీటివనరులు, నీటిపథకాలపై సమీక్ష జరిపారు. కాగా ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ రంగప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసకుమార్‌తోపాటు అందరు డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ పార్వతీదేవి, శ్రీ నరసింహస్వామి గ్రామోత్సవం



**అల్లూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త** దసరా ఉత్స వాలలో భాగంగా అల్లూరు దసరా దేవస్థానం వద్ద వెలసివున్న శ్రీ పార్వతీ దేవి దేవస్థానంలో శుక్రవారం శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ పార్వతీదేవి, శ్రీ నరసింహస్వామిలకు కనుల పండుగగా గ్రా మోత్స వం నిర్వహించారు. దసరా ఉత్స వాలలో ఐదో రోజు దేవస్థానం వద్ద ముగ్గురు దేవతా మూ ర్తులకు విశేష పూల అలంకరణ, విద్యుత్ దీపాలం కరణ, మంగళవాయిద్యాలు, తీన్‌బార్ బ్యాండ్, బాణా సంచాలతో గ్రామోత్స వానికి బయలుదేరిన శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ పార్వతీదేవి, శ్రీ నరసింహస్వామిలకు భక్తులు నైవేద్యాలు సమర్పించారు. గ్రామోత్స వానికి కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డి, సామంతుల సురేష్‌రెడ్డి, జరుగుమల్లి అనిల్‌బాబులు సహకరించారు. దేవస్థానం వద్ద భక్తులు పోటెత్తారు.

## పెన్నా తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చేజర్ల, అక్టోబర్1, ప్రభాతవార్త:** మండలంలోని పెన్నానది పరీవాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణ పేర్కొన్నారు. సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుండడంతో డ్యామ్ భద్రత దృష్ట్యా సోమశిల నుంచి పెన్నానదికి నీటిని విడుదల చేశారు. దీంతో పెన్నానది తీరప్రాంత గ్రామాల ప్రజలు , నదీసమీపంలోకి వెళ్ళవద్దన్నారు. కోటితీర్థం, తూర్పుకంభంపాడు, మడపల్లి, ఉలవపల్లి, మాముదూరు, నడిగడ్డ అగ్రహారం గ్రామాల ప్రజలు పశువులను మేపుకునేందుకు, పొలాల్లోకి వెళ్ళాలంటే పెన్నానదిలోకి వెళుతుంటారు . జలాశయం నుండి వచ్చే నీరు ఏ క్షణంలోనైనా పెరిగే అవకాశం ఉన్నందున తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో దండోరా వేయించినట్లు ఆయన తెలిపారు.

## మాలకొండ ఆదాయం రూ.7.5లక్షలు



**వలేటివారిపాలెం అక్టోబరు 1, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వా మివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమి వారికి రూ.7,53,627ల మేరఆదాయం సమకూ రింది. ఆల య ప్రధాన అర్చకులు గౌరీశంకర్ భక్తులకు తీర్థప్రసాదాలు అ ంద చేశా రు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.5,900 లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.22,480 లు, వివాహాలనిర్వహణ వలన రూ.3,000 లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.54, 600, వాహనపూజల వలన రూ.2,140లు, ప్రత్యేకదర్శనం రూ.1,8 3,300లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.680లు, రూముల అద్దెలు రూ.31,590 లు, కవర్లు అమ్మకం వలన రూ .7,500 లు, అన్నదానం నిమిత్తం రూ.2,15,592లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,96,845లు విరాళాలు నిమిత్తం రూ.30,000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

## మోహిని పల్లకీ ఉత్సవంలో కావలి ఎమ్మెల్యే



**కావలి, అక్టోబరు 1 ప్రభాతవార్త** కావలి పట్టణం బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వేంకట ేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మో త్స వాల సందర్భంగా శనివారం మోహిని పల్లకీ ఉత్స వం, ఊంజల్ సేవ, లక్ష్మి కా సులమాల ఉత్స వం, గరుడవాహన ఉత్స వాలు వైభవంగా జరిగాయి. ఈ ఉ త్స వంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతా ప్‌కుమార్‌రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక నిర్వ హించారు. బృందావనం ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యేని స్వామి వారి కండువతో ఘనంగా సత్క రిం చారు. తీర్థప్రసాదాలు అందజేశారు. మోహిని పల్లకీ ఉత్స వంలో చిన్నారుల దేవతల వేషధారణను ఎమ్మెల్యే అభినందించారు. బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

## శ్రీనాద్‌రెడ్డికి ఉత్తమ పుష్కార అవార్డు



**జలదంకి, అక్టోబర్1ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్‌క్రాస్ జలదంకి శాఖ చైర్మన్ వద్దే. శ్రీనాద్‌రెడ్డి జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినం సంద ర్భం గా ఉత్తమ సేవాపురష్కారానికి ఎం పికయ్యాడు. నెల్లూరు రెడ్‌క్రాస్‌లో శనివారం జరిగిన జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్స వం సందర్భంగా పురష్కారాన్ని జిల్లా డి.పి.ఒ ధనల క్ష్మి, రెడ్ క్రాస్‌చైర్మన్ చంద్రశేఖరరెడ్డి, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దాకారపు రవిప్రకాష్ చేతుల మీదుగా ఆయన అందుకున్నాడు. శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్తాయిలో రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేయ డం, రక్తదానం మీద ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు కరోనా మహమ్మారి సంద ర్భంలో చేసన సేవలను గుర్తించి తనకు ఈఅవార్డుని బహూకరించారని ఇది ఎంతగానో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నాడు.

## కాత్యాయని అలంకారంలో మానసాదేవి



**వరికుంటపాడు, అక్టోబర్1, ప్రభాతవార్త:** తూర్పురొంపిదొడ్ల గ్రామంలో వెలసియున్న శ్రీమానసాదేవి అమ్మవారు ఆరవ రోజైన శనివారం కాత్యాయనీ అలంకారంలో పూజలందు కుం ది. ఈవుత్స వాలు చల్లా వంశస్తుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు అభిషేకాలు గణపతిపూజ నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే వరికుంటపాడులో ఉన్న శ్రీనాగారపొమ్మ అమ్మవారు లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిం ది అభిషేకాలు, గోత్రనామాలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలయాలను విద్యుత్‌దీపాలతొ ప్రత్యేకంగా అలంకరించారు.

## ఐఐఐటికి విద్యార్థులు ఎంపిక



వరికుంటపాడు, అక్టోబర్1, ప్రభాతవార్త: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ఉన్నతపాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఐఐటిలో సీట్లు సాదించినట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ఎల్.ఎన్.ప్రసాద్ తెలిపాడు. 2022 సంవ త్స రానికిగాను పదవతరగతి పరీక్షలలో 576మార్కులు సాధించిన బో గ్యం. అమూల్య ,575మార్కులు సాదించిన షేక్. ఖాజారియాజ్‌విద్యార్దులు ఐఐఐటిలో సీట్లు సాదించారు. ఆపాఠశాల నుండి ప్రతి సంవత్స రం విద్యార్దులు అత్యుత్తమ ఫలితాలు సాదించడంతోపాటుఐఐఐల్లో సైతం సట్లు కైవశం చేసుకోవడం విశేషం. ఈసంవత్స రం సీట్లు పొందిన విద్యార్థులు, తల్లి, దం డ్రులు, ఉపాద్యాయులను గ్రామస్తులు ప్రజాప్రతినిధులు వివిద సంఘాల నేతలు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## రంగనాధుణ్ని దర్శించుకున్న ట్రైనీ ఐఏఎస్ అధికారులు



**నెల్లూరు అక్టోబర్ 01 ప్రభాతవార్త-హర నాధ పురం** నూతనంగా భాద్యతలు చేపట్టబోతున్న ట్రైనీ ఐఏఎస్ అధికారులు శనివారం ఉదయం నగరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీతల్పగిరి రంగనాధస్వామివారిని దర్శిం చుకున్నారు. ఆల య కార్యనిర్వహణాదికారి డబ్బుగుంట వెంక టేశ్వర్లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సా ్వమివారి దర్శనభాగ్యం కల్పి ంచారు. ట్రైనీ ఐఏఎస్‌లు సాకూర్ రంజన్‌ప్రధాన్, అనూష ప్రియ, ఆర్పీ గుప్తా, ఫంకజ్ యాదవ్ తదితర అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. అన ంతరం అ ర్చకస్వాములు వేద ఆశీర్వచనాలు చేసి స్వామివారి తీర్థప్రసాద వినియోగాలను అందజేశారు. ఈకార్యక్ర మంలో ఆలయ చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శాకాంబారి దేవిగా లలితాంబికాదేవి



**రాపూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త** దేవి నవరాత్రులలో బాగంగా ఆరోవరోజు అయిన శనివారం భగవతీ కరుణామయి శ్రీ విజ యేశ్వరదేవి ఆశ్రమంలో శ్రీలలితాంబాకాదేవికి శాకాంబరి అలంకారం నిర్వహించారు. ఉద యం భగవతీ కరుణామయి విజయేశ్వరదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. అనంతరం అమ్మవారికి కుంకు మార్చన లలితా సహస్రనామ పారాయణంచేశారు. సాయింత్రం గజవాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పి రేవతమ్మ, పి విజయ్‌భరత్, పి విజయ్‌గోకుల్, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీదేవిగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు



**రాపూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త** శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా రాపూరులోని శ్రీవాసవీ కన్య కాపరమేశ్వరీ దేవి సన్నిధిలో శనివారం అ మ్మవారు మహాలక్ష్మీదేవి భక్తులకు దర్శనమి చ్చా రు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషే కం నిర్వహించి సాయింత్రం దేవి ఖడ్గమాల, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు.

## శ్రీలలితా దేవిగా అంకాళ పరమేశ్వరీ



**రాపూరు అక్టోబర్ 1ప్రభాతవార్త** దసరా శరన్నతరాత్రి ఉత్స వాలలో భాగంగా వేపినాపి గ్రామదేవత అయిన పోతుకొండ అంకాళ పరమేశ్వరీ దేవి శ్రీలలితాదేవిగా శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో ' మహాత్మాగాంధీ' జయంతి వేడుకలు



**కొడవలూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త:** అక్టోబరు 2వ తేది జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని వేడుకలను కొడవలూరు మండలం, నార్తురాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కళాశాల డైరెక్టర్ పెనుబల్లి క్రిష్ణచైతన్య మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జీవిత విశేషాలతో పాటు, దేశానికి ఆయన చేసిన సేవలు భావితరాల వారికి ఆదర్శప్రాయమని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.కుమార్ బాబు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మహాత్మాగాంధీజీ జీవితమంతా దేశసేవకే పరిపితమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ పెనుబల్లి బాబునాయుడు, డైరెక్టర్ జ్యోతి చంద్రమౌళి, ఎన్ఎస్ఎస్ అధికారి సుబ్రహ్మణ్యం, ఆంగ్లశాఖ అధ్యాపకులు దేవరకొండ రమణ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ పతనం ప్రారంభం



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరును మార్చివేయడంతో వైసీపీ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోవూరులోని ఎన్జీవో కార్యాలయ ప్రాంగణంలో హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుకు నిరసనగా కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పరిపాలన సాధించిన మహనీయుడు దివంగత నేత ఎన్టీఆర్ అన్నారు. తొమ్మిది నెలల్లోనే పార్టీ స్థాపించి అధికారంలోకి వచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అటువంటి మహనీయుని పేరు మార్చివేయడంతో జగన్‌మోహన్‌రెడ్డి పతనం ప్రారంభంమైందన్నారు. ఈ మూడేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇప్పటికైనా హెల్త్ యూనివర్శిటీ విషయంలో ముఖ్యమంత్రి పునరాలోచించి తిరిగి ఎన్టీఆర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబును ప్రతిరోజు తిట్టడం కోవూరు ఎమ్మెల్యేకు తగదన్నారు. ఇప్పటికే ప్రజానీకం ప్రభుత్వ పనితీరుపై విసిగి వేజారి ఉన్నారన్నారు. ఖచ్చితంగా రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లారెడ్డి, బాలరవి, కృష్ణచైతన్య, అశోక్‌కుమార్, శ్రీనివా సులు , వెంకట్, తదితరులు ఉన్నారు. శనివారం దీక్షలో కొడవలూరు మండలానికి చెందిన నేతలు అమ రేంద్రరెడ్డి, మల్లికార్జున, రాజేంద్రకుమార్, మాధవరెడ్డి, మదన్, సుమన్, ప్రసాద్, శివకుమార్, శ్రీనివా సులు, తదితరులు ఉన్నారు.

## ఎస్సై చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** ఓ నిరుపేద కుటుంబ సెల్‌ఫోన్ లేని కారణంగా ప్రభుత్వ పథకాలు అందని పరిస్థితి నెలకొంది. ఈ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు పొందే అర్హత ఉన్నా కేవలం సెల్‌ఫోన్ లేక పో వడంతో అవి దూరమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు చొరవ తీసుకుని తన నిధుల నుంచి ఒక సెల్‌ఫోన్, సిమ్‌కార్డు కొని ఇచ్చి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అందజేసి అందరి ప్రశంసలు ఎస్సై పొందారు. ఎస్సై చూపిన ఈ చొరవకు నాయకులంతా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

**ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా వితరణ** గుమ్మలదిబ్బ ప్రాంతానికి చెందిన బైనా బిందు, దాక్షాయణిలు ఇటీవల కరోనా కారణంగా తండ్రిని కోల్పోయారు. బిందు అనారోగ్యంతో బాధపడడం చూసి చలించిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వారిద్దరిపైన చెరో 30 వేలు నల్లపరెడ్డి ట్రస్టు ద్వారా బ్యాంకులో వేసి బాండ్లను వారికి అందజేశారు. అదేవిధంగా గుమ్మలదిబ్బ ప్రాంతంలో మరమ్మతులో ఉన్న చర్చికి ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా 50 వేలు ప్రకటించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి , వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, చిరంజీవి, అంజన్‌రావు, విజయసేనారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పి. విజయరెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు భాస్కర్‌రెడ్డి, జగదీష్, డీఈ హౌసింగ్, జగదీశ్వరి, డీఈ ఆర్‌డబ్ల్యుఎస్ లీలాప్రకాష్, ఏపీఎం వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జుబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీనియర్ సిటిజన్స్‌కు ఘన సన్మానం



**కోవూరు అక్టోబరు 1 ప్రభాతవార్త :** ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరులోని గ్రామ సచివాలయ కార్యాలయ ప్రాంగణంలో శనివారం 80 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్లను కోవూరు తహసీల్దార్ పద్మజ శాలువా, పూలమాల, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఇటువంటి వృద్ధులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామనానరు.

## మైనార్టీ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

**నెల్లూరుటౌన్, అక్టోబరు 1 ప్రభాతవార్త** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్, మెరి ట్-కమ్-మీన్స్ స్కాలర్‌షిప్స్‌కు జిల్లాలోని మైనారిటీ(ముస్లిం, క్రిష్టియన్స్, బౌ ద్ధులు, సిక్కులు, జైనులు, పారశీకులు)విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి కనకదుర్గా భవాని శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. 2022-2023 సంవత్సరానికి గాను 31-10-2022లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థలు స్కూల్స్, కాలేజిలలో చదువుతున్న విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్స్ పోర్టల్ వైబ్‌సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.స్కాలర్‌షిప్స్, జివోవి.ఇన్ నందు ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం అక్టోబరు 15 చివరి తేది అన్నారు. పోస్టు మెట్రిక్, టాప్ క్లాస్, ఎంసిఎం స్కాలర్ షిప్స్ కొరకు అక్టోబరు 31లోపు దరఖాస్తులను చేసుకోవాలన్నారు. చదువుతున్న కోర్సు కనీసం ఒక సంవత్సర వ్యవధి కలిగి ఉండాలన్నారు. దరఖాస్తుదారులు గతవార్షిక బోర్డు, తరగతి పరీక్షలో 50శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల వద్ద దరఖాస్తు చేయించి హార్డ్ కాపీలను జిల్లా సంక్షేమశాఖాధికారిణి కార్యాలయంలో చేర్చాలన్నారు. వివరాలకు 9849732832 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## సచివాలయ వ్యవస్థ-వాలంటీర్ వ్యవస్థ విప్లవాత్మకం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో అమలవుతున్న సచివాలయ వ్యవస్థ-వాలంటీర్ వ్యవస్థ విప్లవాత్మకమని.. ఈ రెండు వ్యవస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు పేర్కొన్నారు. శిక్షణలో వున్న ఏడుమంది ఐఏఎస్ అధికారులు శిక్షణలో భాగంగా అనూష్‌ప్రియ నేతృత్వంలో నాలుగు రోజులపాటు జిల్లాలోని వింజమూరు మండలం ఊటుకూరులో బసచేసి వివిధ అంశాలపై అధ్యయనం చేసిన విషయం విదితమే. తమ శిక్షణలో చివరిరోజైన శనివారం కలెక్టరేట్‌కు వచ్చిన యువ ఐఏఎస్ అధికారులు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్‌శంకరన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌లతోపాటు జిల్లా అధికారులకు తాము అధ్యయనం చేసిన వివరాలను తెలియజేశారు. ఊటుకూరు గ్రామంలో నాలుగు రోజులపాటు పంచాయితీరాజ్ కార్యకలాపాలు.. గ్రామీణ ఆరోగ్యం.. విద్యావిధానం.. వ్యవసాయం.. తాగునీటి సౌకర్యం.. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు అనే అంశాలపై అధ్యయనం చేశామన్నారు. గ్రామంలో అమలవుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థ-వాలంటీర్ వ్యవస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయన్న వారు ఈ రెండు వ్యవస్థలు విప్లవాత్మకమార్పుకు శ్రీకారం చుట్టాయన్నారు. శిక్షణలో వున్న ఐఏఎస్ అధికారులు అర్పిత్‌గుప్తా, హర్‌కీరత్‌సింగ్, పంకజ్‌యాదవ్, సమీక్షరత్నేష్‌చంద్‌జైన్, సోనంటాబ్గే, సౌమ్యరంజన్‌ప్రధాన్‌లు తమ అనుభవాలను తెలియజేశారు. డిఆర్వో వెంకటనారాయణమ్మ, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డిఎంహెచ్‌ఓ పెంచలయ్య, డిపిఓ ధనలక్ష్మి, ట్రాన్స్‌కో ఎస్ఈ విజయ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, సమగ్రశిక్ష ఏపీడీ ఉషారాణి, డిఈఓ రమేష్, దివ్యాంగులసంక్షేమశాఖ ఏడి నాగరాజకుమారి, ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజ్యాతిరేక విధానాలపై అవగాహన



**కోవూరు అక్టోబరు 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పిలుపు మేరకు కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో శనివారం వీధి కార్నర్ సమావేశ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా పథకాల యొక్క పేర్లు మార్చి తమ సొంత పథకాలుగా చిత్రీకరిస్తుందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్న ఈ ప్రభుత్వ తీరును ప్రజలకు వివరిస్తున్నామన్నారు. నమామే గంగ ప్రముఖ్ ఎం. రమేష్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎం.విజయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి బి. నగేష్, మండల పార్టీ అధ్యక్షుడు రఘు రామయ్య, నేతలు పెంచలరెడ్డి, సుబ్బరావు, సురేష్, జనార్థన్, శ్రీకాంత్, పడవల సురేష్‌లు ఉన్నారు.

**RAMIREDDY SUBBARAMI REDDY ENGINEERING COLLEGE**
(Approved by AICTE, Permitted by Govt. of A.P. & Affiliated to JNTU Anantapur)
N.H.-16, Kadanuthala (V), Bogole (M), Kavali-524142, SPS Nellore (Dt.)
Non-minority Institution :: Ph:08626-297655, Mobile: 9640832229, 9948189711
EAPCET Code: RSRN Website: www.rsrec.edu.in

NOTIFICATION FOR ADMISSION INTO I BTECH CATEGORY "B" SEATS::2022-23

Applications are invited from eligible candidates for admission into B.Tech I Year course under 30% Category "B"(Management Quota) seats for the Academic year 2022-23 in the following branches in accordance with rules and guidelines as prescribed by APSCHE & AP State Government:

| B.Tech Course | CIVIL | EEE | ECE | CSE | CSE (AI&DS) |
|---|---|---|---|---|---|
| Sanctioned Intake | 60 | 60 | 120 | 120 | 60 |
| 30% Category-B-seats | 18 | 18 | 36 | 36 | 18 |

Application forms can be downloaded from the college website or obtained from the office of the College during working hours. The Last date for submission of filled in applications along with copies of relevant certificates/documents by Reg. Post or in person in the College office is 08-10-2022. Merit selected list will be displayed on 15-10-2022. For more details and updates in admission process visit the college website: www.rsrec.edu.in
For Admission details Contact: 9948189711
Date: 01.10.2022 Sd/-Principal

## పూర్వ విద్యార్థులకు అభినందన



**బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ స్కూల్‌లో చదివి ఇడుపులపాయాలో ట్రిబుల్ ఐటి సీట్లు సాధించిన పూర్వ విద్యార్థులు కొంజేటి రుషిత, కొత్త తేజస్విని పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ ఘనంగా సత్కరించారు. ఈ విద్యార్థులిద్దరు, చిన్నతనం నుండి 8 వతరగతి, 9 వతరగతి వరకు శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో చదివినట్లు ఆయన పేర్కున్నారు. ఈవిద్యార్థులిద్దరు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన వారిని ఆశీర్వదించారు.

## విద్యార్థులు గ్రంధాలయాలను సందర్శించాలి



**ఉదయగిరి అక్టోబర్ 1 ప్రభాతవార్త** విద్యార్థులు విజ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని సెలవలలో గ్రందాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమీటి సభ్యులు ఎం మాల కొండారెడ్డి అన్నారు. శనివారం ఉదయగిరి గ్రంధాలయాని సందర్శించిన సెలవు రోజులలో విద్యార్థులు గ్రంధాలయాలకు వచ్చి జ్ఞానసంపదను పెంపొందించుకొని పోటీ పరీక్షలలో ఉద్యోగాలు సాధించాలని సూచించారు. మాజీ గ్రంధాలయ బాండాగారి పజునుల్లా ,గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, రాష్ట్ర ఉపాద్యాక్షులు కనకయ్య, గ్రంధాలయ ఉద్యోగి ఎస్‌కె సందానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 84.79 శాతం పెన్షన్ల పంపిణీ

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** జిల్లాలో అక్టోబర్ నెలకు సంబందించి సామాజిక పెన్షన్ల నగదు పంపిణీ శనివారం 84.79 శాతం జరిగింది. మొత్తం 3,05,503 మందికి పెన్షన్లకు సంబంధించిన నగదు పంపిణీ చేయాల్సివుండగా అందులో 2,58,873 మందికి శనివారం నగదు అందజేశారు. మండలాలవారీగా రాపూరు మండలంలో అత్యధికంగా 93.38 శాతం, ఆత్మకూరు అర్బన్‌లో 90.39 శాతం, కొడవలూరులో 90.33 శాతం, అల్లూరులో 89.96 శాతం, తోటపల్లిగూడూరులో 89.92 శాతం, ఇందుకూరుపేటలో 89.91 శాతం, వెంకటాచలంలో 89.81 శాతం, కలువాయిలో 89.67 శాతం, మనుబోలులో 89.60 శాతం, ఆత్మకూరులో 89.27 శాతం, విడవలూరులో 89.11 శాతం, నెల్లూరులో 89.01 శాతం నగదు పంపిణీ జరిగింది. ఇక అత్యల్పంగా వలేటివారిపాలెం మండలంలో 74.07 శాతం, కావలిలో 76. 28 శాతం, గుడ్లూరులో 76.70 శాతం, కందుకూరు అర్బన్‌లో 76.72 శాతం, దగదర్తిలో 77.17 శాతం, కందుకూరులో 77.57 శాతం, కొండాపురంలో 77.73 శాతం మేర నగదు పంపిణీ జరిగింది.

## కలెక్టరేట్ వద్ద బిజెపి ప్రజాపోరు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** భారతీయ జనతాపార్టీ జిల్లాశాఖ ప్రతినిధులు శనివారం కలెక్టరే ట్ వద్ద ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేత, నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందన్నారు. కేంద్ర నిధులతో నవరత్నాలు పేరిట సంక్షేమపథకాలు అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం ఆయా పథకాలలో ప్రధానమంత్రి బొమ్మ లేకుండా జగన్మోహన్‌రెడ్డి ఫోటోలు పెడుతుండడం దారుణమన్నారు. ఇక వైసీపీ పాలన అరాచకంగా వుందన్న బిజెపి నేతలు రెవెన్యూ, పోలీస్‌వ్యవస్థలను తమ ఆధీనంలో వుంచుకున్న వైసీపీ నాయకులు తమకు గిట్టనివారిని అణచివేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రత్యేకించి నెల్లూరుజిల్లాలో ఇసుకమాఫియా, లిక్కర్‌మాఫియా చెలరేగిపోతున్నాయన్న వారు ప్రజాస్వామ్యానికి ఇది ప్రమాదకరమన్నారు. వైసీపీ నిరంకుశ విధానాలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా వుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ కమీషనర్‌కు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభా త వార్త** ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి జి ల్లా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘాల సమాఖ్య ప్రతినిధులు చిర సాని కోటిరెడ్డి నేతృత్వంలో శనివారం నెల్లూరుకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరా లసంస్థ కమీషనర్ అరుణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో మొదటి పంటధాన్యం రైతుభరోసాకేంద్రాలలో విక్ర యించి ఆరు నెలలవుతున్నా ఇంకనూ రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. జలదంకి మండలంలో ఇప్పటికీ కొందరు రైతులకు ట్రక్‌షీట్లు రాలే దన్న వారు జిల్లాలోని వే బ్రిడ్జ్ తూకాలలో చాలా వ్యత్యాసం వున్నందున రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేయించి రైతులకు న్యాయం చేయాలని కమీషనర్‌ను కోరిన వారు ఇక మొదటిపంట తాలూకా ధాన్యం తోలిన రవాణా చార్జీలు ఇప్పించాలన్నారు. ఇలాగే ఎగుమతి కూలీలకు టన్నుకు రూ. 250 చొప్పున చెల్లించాల్సిన రూ. 10 కోట్లు తక్షణమే విడుదల చేయాలన్నారు.

## సమర్థవంతంగా సేవలు అందించాలి



**సైదాపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** గ్రామ సచివాలయాల ద్వారా అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక సమాఖ్య కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా హౌసింగ్ శాఖ ద్వారా గ్రామీణ్ పథకం ద్వారా చేపట్టిన పేదలందరికీ ఇళ్లు, పురోగతిపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సచివాలయాల ద్వారా అందించే సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. హౌసింగ్ ఏఈ భాస్కర్‌రావు, ఈవోపీఆర్‌డి శశీంద్రాణి పాల్గొన్నారు.

## సంతాన లక్ష్మీగా ఆదిలక్ష్మీ అమ్మవారు



**రాపూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెంచలలక్ష్మీనరసింహస్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారు శరణవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా పూజా కార ్యక్రమాలు నిర్వహించి ఆస్థాన సేవ నిర్వహించారు. ఈకార ్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి, ఇఒ జొల్లు వెంకటసుబ్బయ్య, పలువురు పాలక మండలి సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు తొలగించడం దారుణం



**నెల్లూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** పేదల కడుపునింపే అన్న క్యాంటీన్లను సైతం అన్నం విలువ, ఆకలి విలువ తెలియని జగన్ ఆ క్యాంటీన్లను కూడా కూల్చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, మాజీ కార్పొరేటర్ పిట్టి.సత్యనాగేశ్వరరావు ఆరోపించారు. శనివారం నగరంలోని 46వ డివిజనులోని బృందావనంలో తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆదేశాల మేరకు ఆ డివిజను నాయకుడు శివ, నేతలు కలిసి అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, పిట్టి.సత్యనాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆసుపత్రులకి వచ్చే ఎంతోమంది రోగులకు, వారి కుటుంబసభ్యులకు ఉచితంగా భోజనం అందించడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. కుప్పంలో చంద్రబాబునాయుడు ప్రారంభించిన క్యాంటీన్‌ను వైకాపా నేతలు కూల్చేసి రాక్షసానందం పొందుతున్నారని వారు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో అభాగ్యుల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే జగన్ అధికారంలోకి రాగానే వాటిని మూసేశారని విమర్శించారు. స్వంత నిధులతో టీడీపీ నేతలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్లను సైతం కూల్చేస్తున్నారని ఇది దుర్మార్గమన్నారు. నగర ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అన్నదానాలు చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏడుకొండలు, పెంచల్‌బాబు, రమణయ్య, నాగరాజు, దశసాదరామరెడ్డి, ఉపేంద్ర, విజయ్‌కృష్ణ, కిరణ్, గోపి, నూరఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రక్తదాతల సంఖ్య పెరగడం అభినందనీయం



**కావలి, అక్టోబరు 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో మూడేళ్లలో రక్తదాతల సంఖ్య బాగా పెరగడం ఎంతైనా అభినందనీయమని రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు డాకారపు రవిప్రకాష్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో శనివారం జాతీయ రక్తదానోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్తదానంపై అవగాహన పెంచేందుకు రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ నిర్వహించిన గిన్నీస్ బుక్ రికార్డ్ కోసం రక్తదాతల నమోదు, వన్ మిలియన్ బ్లడ్ గ్రూపింగ్, రాష్ట్ర వ్యాప్త సైకిల్ ర్యాలీ లాంటి భారీ కార్యక్రమాలు నిర్వహించడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలక మండలి సభ్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ సురక్షిత రక్తదాన ప్రక్రియ కోసం విశేష కృషి చేసి అంతర్జాతీయ ఖ్యాతి పొందిన డాక్టర్ జయగోపాల్ జాలి జన్మదినమైన అక్టోబరు 1వ తేదిని జాతీయ రక్తదాన దినోత్సవంగా పాటించడం జరిగిందన్నారు. ఈ నెలంతా రక్తదానంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి రమ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోనే రక్తదానంపై అవగాహన పెంచి ప్రసవించే తల్లుల ప్రాణాలు కాపాడాలన్నారు. అనంతరం డాక్టర్ జాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వచ్ఛంద రక్తదాత మాలకొండయ్యను సత్కరించారు. రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, జీవిత సభ్యులు పూనూరు మురళిధర్‌రెడ్డి, జంద్యాల సుమితీలత, పేరూరి కొండలరావు, ఓరుగంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అమలు కానీ పథకాలకు అర్భాటపు ప్రచారం



**నెల్లూరుటౌన్, అక్టోబరు 1 ప్రభాతవార్త** దుల్హన్ పథకం అమలు కానీ పథకమని ఆర్భాటపు ప్రచారం తప్ప వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనార్టీలకు చేసిన ప్రయోజనం ఏమి లేదని తెలుగుదేశంపార్టీ నెల్లూరు నగర మైనార్టీ అధ్యక్షుడు సాబీర్‌ఖాన్ అన్నారు. నెల్లూరు నగరంలోని బార షహీద్ దర్గా ఈద్గా ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యావత్ ముస్లిం అక్కచెల్లెళ్లకు నిబంధనలతో కూడిన అమలు కానుటవంటి మోసపూరితమైన దుల్హన్ పథకాన్ని వైసిపి సర్కార్ ప్రకటిం చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముస్లిం మైనార్టీ సామాజిక వర్గాన్ని మో సం చేసే విధంగా ప్రచారాలకు పరిమితమయ్యారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో ముస్లింలకు దుల్హన్ పథకాన్ని లక్షరూపాయాలు చేస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా పథకాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వైసిపి అధికారంలోకి వచ్చిననాటి నుంచి ముస్లిం సమాజిక వర్గానికి చెందాల్సిన సంక్షేమ పథకాలు అందనివ్వకుండా దాటవేశారన్నారు. ముస్లింలు మోసం చేస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముస్లింలు గుణపాఠంచెప్పాలన్నారు. ఈసమావేశంలో సత్తార్, అస్లాం, అఫ్జల్, బషీ ర్, మునా ఫ్, ఇలియాస్, సాజీద్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అమానుషంగా దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలి



**కావలి, అక్టోబరు 1 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో హోటల్ నిర్వహిస్తున్న మహిళపై అమానుషంగా దాడి చేసిన కాళహస్తి సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని కావలి ఉమెన్ ఫోర్స్ నేతలు డిమాండ్ చేశారు. శనివారం కావలిలో నిర్వహించిన సమావేశంలో కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధా నోపాధ్యాయిని చాకలకొండ శారద, అధ్యక్షురాలు ఎస్.ప్రభావతి, కార్యదర్శి జి.అమరజ్యోతిలు పాల్గొని మాట్లాడారు. శ్రీకాళహస్తిలో హోటల్ నిర్వహిస్తున్న మహిళపై రాత్రిపూట సిఐ వచ్చి దుర్భాషలాడుతూ బూటుకాలుతో తన్నడం అత్యంత దారుణమన్నారు. ఆపరేషన్ చేయించుకున్నానని ఆ మహిళ ప్రాధేయపడినా లెక్కచేయకుండా సభ్యసమాజం తలదించుకునేలా పొట్టపై పలుమార్లు కొట్టి గాయపర్చిన సిఐని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. హోం మినిస్టర్, డిజిపిలు స్పందించి ఈ సిఐని సస్పెండ్ చేయాలన్నారు. ఫ్రెండ్లీ పోలీస్‌కు గండికొట్టిన సిఐ చర్యల్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మణం

**మనుబోలు అక్టోబర్ 1 ప్రభాతవార్త** చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మణం చెందారు. మృతుడు నాయడుపేటకు చెందిన కాలమాని హరికృష్ణ (40) రోడ్డు ప్రమాదంలో బర్త మృత్యవాత పడటంతో భార్య అన్నపూర్ణ ఇద్దరు చిన్నార్లు కన్నీరుమున్నీరు విలపించారు. నెల్లూరు నుండి నాయడుపేటకు వెళ్లీ ప్రయత్నంలో లారి టాప్‌పై ఎక్కి హరికృష్ణ ప్రయాణం చేస్తున్నాడు పోర్టు రోడ్డుకు వచ్చే సరికి వెనుక నుంచి లారీ వచ్చిన హరికృష్ణ ప్రయాత్నిస్తున్న లారీని ఢీకోంది. ప్రమాదంలో హరికృష్ణ లారీ చక్రాలు క్రిందపడి మృతిచెందినాడు. మృతదేహన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం ఆసుపత్రికి తరలించి ఎస్ఐ ముత్యాలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## మహాలక్ష్మమ్మ అలంకారంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు



**బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త** మండలకేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని వాసవీనగర్‌లో కొలువైవున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని డబ్బుతో, రకరకాల పండ్లతో ప్రత్యేక అలంకారం చేశారు. అలాగే ప్రత్యేకంగా పూలతో పూలంగిసేవను చేశారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా యినుగూరు బాలయ్య, యినుగూరు రమణయ్య, యినుగూరుసుబ్బారావు, యినుగూరు శ్రీనివాసులు, యినుగూరు రాధా కృష్ణయ్య, యినుగూరు సుబ్బారావు, కాకరపర్తి ప్రభాకర్, బలభద్ర మల్లికార్జున వరప్రసాద్, శ్రీరాం లక్ష్మీనరసిం హులు, గునుపూటి వెంకరామయ్య, దుగ్గిశెట్టి వెంకట సుబ్బారావు, అచ్యుత్ వెంకట సుబ్రహ్మణ్యం, కోటా లక్ష్మీ నారాయణ, వ్యవహారించారు. సినీ అండ్ టివిఆర్టిస్ట్ శ్రీదర్‌రెడ్డి టీమ్‌వారిచే మాట్లాడే బొమ్మ, హాస్య వల్లరి, భరతనాట్యం, జానపద నృత్యాలు ప్రదర్శనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొ నిఅమ్మవారిని దర్శించుకున్నారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## సాయి మందిరంలో మహాలక్ష్మి దేవికి కుంకుమార్చన



**బిట్రగుంట, అక్టోబరు 1 ప్రభాతవార్త** బోగోలు రాజా వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మహాలక్ష్మి దేవి అలంకారాన్ని చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కూడా వర్షం కురు స్తున్నప్పటికీ శ్రీ స్వామి వారు, అమ్మవార్ల దర్శనం కోసం ఆలయంలో తీవ్ర రద్దీ ఏర్పడింది. దేవస్థానంలో ప్రత్యేక పూజల నంతరం అన్నదాన కార్యక్రమం, ఊంజల్ సేవ నిర్వహించారు.

## లలిత త్రిపురసుందరిగా శ్రీపర్వత వర్దినీ దేవి



**కలిగిరి, అక్టోబర్ 1, ప్రభాతవార్త;** దశరా శరన్నవ రాత్రులలో బాగంగా కలిగిరిలో శ్రీపర్వత దర్దినీ సమేత రామలింగే శ్వర స్వామి దేవిస్తానములో దశరా వేడుకలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అమ్మవారు రోజుకొక దేవతామూర్తిరూపంలో బక్తులకు దర్శనమిస్తూ వారికోర్కెలు తీరుస్తున్నారు. శనివారు అమ్మవారు లలితాత్రిపుర సుందరిగా బక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా శివాలయం బక్తులతో కళకళలాడు తుంది. ఆలయ ధర్మకర్త సుద్దల శ్రీనివాసులు అలయ ఆగమ పండితులు నాగేంద్రస్వాములవారి ఆద్వర్యంలో బక్తులకు సకల సౌకర్యాలు కల్పింస్తున్నారు. ప్రత్యేకపూజలు, ప్రత్యేక కుంకుమ పూజ, ఆలయ దర్శనము, తీర్ధ ప్రసాదాలు అందజేస్తున్నారు. మండలంలోని తెల్లపాడులో వెలసిన శ్రీబద్రకాళీ అమ్మవారి ఆలయంలో దశరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## గాయత్రిదేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు అక్టోబరు 1 ప్రభాతవార్త** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసియున్న రాజరాజేశ్వరి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఆలయంలో ప్రధాన అర్చకులు మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో రుత్వికులు జీవీఎస్ఎన్ రుత్విక్ శర్మ ప్రతే ్యకంగా పూజ కార్యక్రమా లను భక్తిశ్రద్ధలతో నిర్వహించారువారం అమ్మవారు దేవి అలం కరణంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయం లో అమ్మవారికి పూలంగిసేవ, పల్లకిసేవ కార్యక్రమాలను కనుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కె. భువనేశ్వర్‌రావు, పద్మజ వారికుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్తలు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, స్వరూప్‌కుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కావలి శివాలయంలో చండీశ్వరి దేవి అలంకారం



**కావలి, అక్టోబరు 1 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ దుర్గాభ్రమరాంబ మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం చండీశ్వరి దేవి అలంకారాన్ని ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆర్. ఎస్.శశిధర్‌గురుకుల్ నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు అభిషేకోత్సవాలు, నవకలశార్చన, జపము, నవావర్ణార్చన, రుద్ర హోమం, చండీహోమం, బలిహరణ కార్యక్రమాలు జరిగాయి. దేవీ ఆలయ ఉత్సవం వైభవంగా జరిగింది. భక్తులు పాల్గొని తరించారు.

## కన్యకాపరమేశ్వరి అలంకారంలో అమ్మవారు



**కోవూరు అక్టోబరు 1 ప్రభాతవార్త** కోవూరులోని రైల్వేఫీడర్సు రోడ్డులో వెలసియున్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ఆలయంలో ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అ మ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేక పూ జను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా చీమకుర్తి సతీష్, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. శనివారం అమ్మవారు కన్యకాపరమేశ్వరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు లలితసహస్రనామా పారా య ణాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ ఛైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆలయ కార్యదర్శిఎస్. రమేష్‌బాబు గుర్రంనవీన్‌కుమార్, సత్య నారా యణ, వెంకటేశ్వర్లు, అనిల్ , ఎం. రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## రక్తదాత ప్రేరేపకులకు సన్మానం



నెల్లూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త-వైద్యం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ రక్తనిధి కేంద్రంలో డాక్టర్ జేజి.జోలీ జన్మదినాన్ని పురస్కరించుకుని అత్యధికసార్లు రక్తదానం చేయించిన రక్త ప్రేరేపకులకు శనివారం జ్ఞానికలు, ప్రశంసా పత్రాలను జిల్లా పంచాయతీ అధికారి ఎం.ధనలక్ష్మీ, రెడ్‌క్రాస్ ఛైర్మన్ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డి అందచేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి ఎం.ధనలక్ష్మీ, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కి ఒక ప్రత్యేక గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో రక్తనిల్వలు కొరత వల్ల ఇంకా అనేకమందికి రక్తము అవసరం ఉందని, యువత రక్తదానం చేయాలని పర్వతరెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నెల్లూరు రెడ్‌క్రాస్ రక్తనిధికి రాష్ట్రస్థాయిలో ఒక విశిష్టతను సంతరించుకుందని వెల్లడించారు. జిల్లాలో ఏటువంటి విపత్తులు ఎదురైనా మేము ఉన్నామనే ధైర్యాన్ని కలిగించి వారికి ఆపన్న హస్తమును అందిస్తున్నారని, ఇంతమంది రక్త ప్రేరేపకులను రెడ్‌క్రాస్‌లో చూడడం ఎంతో ఆనందంగా ఉందని ధనలక్ష్మీ పేర్కొన్నారు. ముందుగా ఛైర్మన్ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి సురేష్‌కుమార్‌జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు డి.రవిప్రకాష్, యడవల్లి.సురేష్, దాసరి.రాజేంద్రప్రసాద్, రక్తనిధి కన్వీనర్లు సిహెచ్.అజయ్‌బాబు, శ్రీరంజని, కోకన్వీనర్లు ఏవి.రమణయ్యలతో కలిసి, డాక్టర్ జేజీ.జోలి చిత్రపటానికి ఛైర్మన్ పర్వతరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జీవితకాల సభ్యులుచ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రస్టు చొరవతో విద్యార్థినికి సర్టిఫికేట్లు అందజేత



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామానికి చెందిన కె. మేఘన 2014-17 సంవత్సరంలో నెల్లూరులోని ఒ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదివింది. అప్పట్లోనే తెలుగుదేశం ప్రభుత్వం ఫీజ్ రియంబర్స్‌మెంట్ నిధులు మేఘనకు విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల మోడేగుంటలో జరిగిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి ఆ విద్యార్థిని తీసుకెళ్లారు. ఇందుకు ఆయన స్పందించి మేఘనకు సంబంధించిన ఫీజ్ రియంబర్స్‌మెంట్ నిధులు ఎన్ఎస్ఆర్ చారిటబుల్ ట్రాస్టు ద్వారా 60 వేల రూపాయలను చెల్లించి శనిఆరం జరిగిన కార్యక్రమంలో మేఘనకు ఒరిజినల్ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అప్పులు కూడా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చాలా వరకు తీర్చారన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి , రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ కిషోర్ సింగ్, జెడ్పీటీసీ కె. శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, మాజీ సీడీసీ ఛైర్మన్ సుబ్బారెడ్డిలు ఉన్నారు.

## పగటి వేషాలతో ముఖ్యమంత్రి కాలేరు



**కోవూరు, అక్టోబర్1 ప్రభాతవార్త :** సంక్రాంతికి, దసరాలకు పగటి వేషాలు వేసేవారు వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఘాటుగా పేర్కొన్నారు. కోవూరులోని గుమ్మలదిబ్బ గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పగటి వేషగాలు చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌బాబులు ముఖ్యమంత్రి పీఠంపై కన్నేశారని, వీరంతా విసిటింగ్ అల్లుళ్లగా విజయవాడకు వస్తున్నారని తప్ప ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అభిమానంతో కాదన్నారు. విసిటింగ్‌గా వచ్చినప్పుడు ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని తిట్టడమే తప్ప వారికి వేరే పనిలేదన్నారు. వారు ఎన్ని వేషాలు వేసినా ముఖ్యమంత్రి కాలేరని, ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రి అని నిర్ణయించుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మనుగడ లేదని, త్వరలో ఆ పార్టీ కనుమరుగు అయిపోవడం ఖాయమని పేర్కొన్నారు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే చంద్రబాబుకు దివంగత నేత ఎన్టీఆర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు గుర్తుకువస్తారే తప్ప మిగతా సమయాల్లో రారన్నారు.

**ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తుంది** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌పై వైశ్రా హోటల్ దగ్గర చెప్పులు వేసి రాళ్లతో కొట్టించిన చంద్రబాబుకు ఆ మహనీయుని పేరు ఎత్తే అర్హత లేదన్నారు. ఆ సంఘటన జరిగిన తర్వాత ఎన్టీఆర్ గృహంలో ఆయన తీవ్రంగా మదనపడి ఈ రోజుతో ఎన్టీఆర్ మృతిచెందాడని ఆయన చెప్పడం తామంతా కన్నీటి పర్యంతం అయ్యామన్నారు. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచి ఎన్టీఆర్ కుటుంబంలో కలహాలు రేపిన చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కూడా లేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు తన తీరు మార్చుకుని హైదరాబాద్‌లో కూర్చోని మనవితో ఆటలాడుకోవాలని హితవు చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కిషోర్ సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, చిరంజీవి, అంజన్‌రావు, విజయసేనారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పి. విజయరెడ్డి, తహసీల్దార్ ఎం.పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు భాస్కర్‌రెడ్డి, జగదీష్, డీఈ హౌసింగ్, జగదీశ్వరి, డీఈ ఆర్‌డబ్ల్యూఎస్ లీలాప్రకాష్, ఏపీఎం వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జుబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర అధికారులకు స్వాగతించిన జేసీ





**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** ఒక రోజు పర్యటన నిమిత్తం నెల్లూరుకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాల వైస్‌ఛైర్మన్-మేనేజింగ్ డైరక్టర్ వీరప్యాండన్, కమీషనర్ అరుణకుమార్‌లకు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ స్వాగతంపలికారు. ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష జరిపేందుకు శనివారం కలెక్టరేట్‌కు వచ్చిన ఇద్దరు ఐఏఎస్ అధికారులకు జేసీ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## జెడ్పీ సీఈఓకు ఆత్మీయ సత్కారం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** జిల్లాపరిషత్ సీఈఓగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన చిరంజీవిని ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఈదూరు విజయకుమార్, డిక్కి జిల్లా కో-ఆర్డినేటర్ కావలి శ్రీనివాసులు, సీనియర్ దళిత నాయకులు గిరి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం జెడ్పీలో సీఈఓను కలిసిన వారు ఆయనకు ఆత్మీయసత్కారం చేశారు.

## నారాయణలో విరిగిన ఎముకల వైద్యవిజ్ఞాన సదస్సు



**నెల్లూరురూరల్, సెప్టెంబరు29 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని నారాయణ వైద్య కళాశాలలో శనివారం విరిగిన ఎముకలకు ఆధునిక వైద్యవిధానం అన్న అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. హాస్పటల్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో వివిద ప్రాంతాల నుండి విచ్చేసిన సంబంధిత వైద్య నిపుణులు పరిశోధనాత్మక వ్యాస సమ ర్పణలు చేశారు. నారా యణ ఎముకల విభాధిపతి డాక్టర్ బిజూ రవీం ద్రన్ ఈసందర్భంగా మాట్లాడుతూ, ఆధునిక వైద్య విధానాలను అందిపుచ్చుకుని శస్త్రచికిత్సలు నిర్వ హించడం ద్వారా సత్ఫలితాలు వస్తాయన్నారు. తద్వారా క్లిష్టతరమైన చికిత్సలు విజయవంతం అవుతాయని వివరించారు. వైదు ్యలు కె.వి.జయప్రకాష్, బిజూరవీంద్రన్, కె.హరికృష్ణారెడ్డి, ఎస్ నటరాజన్, ఎన్.విష్ణు వర్ధన్‌రెడ్డి తదితరులు పరిశోధనాత్మక వ్యాస సమర్పణలు చేసిన వారిలో ఉన్నారు. మెడికల్ సూపరిం టెం డెంట్ డాక్టర్ బి. హరిప్రసాదరెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ చంద్రశేఖర్ సదస్సును జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వైద్యులు అన్వేష్, హరికృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి నిర్వహణలో జరిగిన ఈకార్య క్రమంలో ఎజియం భాస్కర్‌రెడ్డి తదితర వివిద రాష్ట్రాల వైద్య నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరంజీవి యువత అధ్యక్షులు సిద్దుకు రెడ్‌క్రాస్ అవార్డు



కావలి, **అక్టోబరు 1 ప్రభాతవార్త** మెగాస్టార్ చిరంజీవి యువత కావలి పట్టణ అధ్యక్షులు, జనసేన నేత యం.వి.సిద్దుకు రెడ్‌క్రాస్ అవార్డుతో కూడిన సర్టిఫికేట్ అందజేసి సత్కరించింది. ప్రపంచ రక్తదానోత్సవం పురస్కరించుకొని నెల్లూరు రెడ్‌క్రాస్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో సిద్దును సత్కరించి అభినందించారు. ఈ ఏడాది అత్యధికంగా రక్తదానం చేయించినందుకు గాను ఈ అవార్డు అందజేశారు. నెల్లూరు డిపివో ధనలక్ష్మి, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు సిద్దుని సన్మానించి అవార్డు, సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా తనకు అండగా నిలబడుతున్న మెగా అభిమానులకు 8 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సూచనలు, సలహాలు అందజేస్తున్న కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, చిరంజీవి రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, నెల్లూరు జిల్లా పవన్‌కళ్యాణ్ అధ్యక్షులు హరిరెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అన్ని గ్రామ పంచాయితీలలో నేడు గ్రామసభలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త** గాంధీజయంతి పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయి తీ లలో ఆదివారం గ్రామసభలు నిర్వహించాలని జిల్లా పంచా యితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో సూచించారు. ఆదివారం, సోమవారం ఈ గ్రామసభలు నిర్వహించాల్సి వుందన్న ఆమె ఇందుకు సంబందించిన సమగ్రమైన సూ చనలు ఇప్పటికే జారీచేయడం జరిగిందన్నారు. సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగే ఈ గ్రామసభలలో గ్రామంలోని అందరు ఓటర్లు, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొ నాల్సివుందన్న డిపిఓ ఈ గ్రామసభలలో లబ్దిదారు- ప్రాధా న్యతా కార్యక్రమాలు, కార్యకలాపాల అమలులో ప్రగ ్తి, గ్రామాలలో చేపట్టిన ప్రజాపనులు, భౌతిక, ఆర్థిక, ప్ర గతి నివేదికలు, నేరుగా ప్రయోజన బదిలీ (డీబీటీ) ద్వారా అందించిన సర్వీసులపై సమీక్ష, అమలులోకి తెచ్చిన ఏవేనీ ఇతర మార్పులపై చర్చించి తీర్మాణాలు చేయాల్సివుందన్నారు. డివిజనల్ పంచాయితీ అధికా రులు, ఎంపీడీఓలు, విస్తరణాధికారులు, పంచాయితీ కార్యదర్శులు గ్రామసభల నిర్వహణపై డిపిఓ కార్యా లయానికి నివేదికలు అందజేయాల్సివుందని ధనలక్ష్మి ఆప్రకటనలో సూచించారు.

## కుక్కలగుంట ప్రాంతంలో పర్యటించిన డిఎంహెచ్ఓ



**నెల్లూరు అక్టోబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** నగరంలో వర్షం పడుతున్న నేపథ్యంలో కుక్కలగుంట ప్రాంతంలో డీఎంహెచ్ఓ ఎం.పెంచలయ్య పర్యటించారు. ఈ పర్యటనలో నీరు నిల్వ ఉండడం ఆ నీటిలో లార్వా ఉండడాన్ని ఆయన గుర్తించారు. వెంటనే ఆ ప్రాంతంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు ఆ ప్రాంతంలో పర్యటించి నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు గుడ్లు పెట్టి తమ సంతతిని పెంచుకుంటుందని ఈ దోమ కాటు వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మురుగు కాలువల్లో, నీరు నిల్వ ఉన్న గుంటల్లో లార్వాను చంపేందుకు ఆయిల్ బాల్స్‌ను వేశారు. అలాగే గంబోసియా చేపలను వదిలారు. ఇళ్ళ దగ్గర నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆ ప్రాంత వాసులకు సూచించారు. ఇళ్ళ చుట్టుపక్కల ప్రాంతాల్లో చెత్త చెదారం వేయరాదని విజ్ఞప్తి చేశారు. ఇళ్ళలో నీళ్ళ తొట్టెలు, డబ్బాలు, పాతటైర్లు, కొబ్బరి చిప్పలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉంచకుండా చూడాలని కోరారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు మీ ప్రాంతాల్లో లార్వా ఉన్నట్లు మీరు గుర్తిస్తే వెంటనే తగిన నివారణ చర్యలు చేపట్టాలని వారిని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని దోమ నియంత్రణ అందరి భాద్యతని ఆ పరిసర ప్రాంత ప్రజానీకానికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటప్రసాద్, డాక్టర్ దయాకర్, సుధీర్, డాక్టర్ ప్రమోద్, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత, హెల్త్ సూపర్‌వైజర్స్ సతీష్, మలేరియా నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కాకాణిని సన్మానించిన చెరకు రైతులు



**సంగం అక్టోబర్ 1 ప్రభాతవార్త** సంగం మండలంలోని చెరకు రైతులు వెంగారెడ్డిపాలెం సర్పంచ్ ,వైసిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి తదితరులు వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి గజమాలలతో సన్మానించారు. ప్రభగిరి పట్టణం చెఱుకు రైతుల బకాయిలు కొంతమేర వచ్చినందుకు కృతజ్ఞతగా వారు మంత్రిని కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులతో ఎమ్మెల్యే మేకపాటి రివ్యూ



**సంగం అక్టోబర్ 1 ప్రభాతవార్త** సంగం మండలం వంగల్లుగ్రామంలో గడపగడపకు రెండో రోజు కార్యక్రమంలో ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ కుమార్‌రెడ్డి రైతు భరోసా కేంద్రంలో రివ్యూ సమా వేశంనిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హరిజనవాడ, అరుందతీయవాడ, వడ్డిపాళెం, ఎస్‌సి కాలనీలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా పలువురుకి పెన్షన్లు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని నమోదు చేసుకొని పరిష్కరించే దిశగా అధికారులకు సూచనలు ఇస్తు న్నట్లు తెలిపారు. గడపగడపకు కార్యక్రమానికి విశేష స్పం దన లభిస్తుందని అన్నారు. వర్షాన్ని సైతంలెక్క చేయకుండా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌కుమార్‌రెడ్డి గ్రా మం లో పర్యటించారు. ఈకార ్యక్రమంలోఈ కార ్యక్రమంలో తహసిల్దారు జయవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఒ గోపి, మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, ఎం పిపి పందిళ్లపల్లిశివకుమార్‌రెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, గంగపట్నం చంద్రశేఖరయ్య, కాకు మధుసూదన్‌యాదవ్, రావుల ప్రసాద్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి మెంబర్ దేవసహాయం, ఎంపి టిసి సభ్యులు ముడి మల్లికార్జునరెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ సయ్యద్ మన్సూర్, జెండాదిబ్బ నాయకులు కరకం బాకం శంకరయ్య, పెరమన పట్టాభి, మక్తాపురం ఫణేంద్రరెడ్డి, వంగల్లు మోహన్‌రెడ్డి ,మాదవ్‌రెడ్డి, పగడాల రఘు రామయ్య, తదితరులు పాలొ ్గన్నారు.

## లక్ష్మీదేవి అలంకారంలో నాగవరప్పమ్మ



**కోవూరు అక్టోబరు1 ప్రభాతవార్త** కోవూరులో వెలసియున్న శ్రీ నాగవరప్పమ్మ ఆలయంలో శనివారం ప్రాత:కాలమునే సాంప్రదాయబద ్ధంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ ం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో పాలాభిషేక పూజలు చేప ట్టారు. ఈసందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో, పూలతో అత్యంత వైభవంగా అలంకరించారు. సోమవారం అమ్మవారు లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభ యకర్తలుగా కోవూరు బలిజసంఘం వ్యవహరించారు. స్థానిక కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంనుంచి బలిజ సంఘీ యులు ఊరేగింపుగా మేళాతాళాలు , ఆలయానికి చేరుకొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహక కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, తదితరు లు ఉన్నారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .